నేటి నుంచి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

దుండిగల్,మార్చి5: శైవభక్తులు విశేషంగా జరుపుకునే మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు సూరారంలోని శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయం ముస్తాబైంది. మహానగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి విరివిగే విచ్చేసే భక్తులకు ప్రత్యేక వసతులు కల్పించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకునేందుకు ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా మేడ్చల్ జిల్లాలోనే కీర్తి ఘడించిన కీసర మల్లికార్జునస్వామి ఆలయం తర్వాత అంతటి స్థాయిలో భక్తులచే నీరాజనాలు అందుకుంటున్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి, సూరారం, శివాహిల్స్‌లో వెలసిన శ్రీఉమామహేశ్వర స్వామి వారు. బుధవారం(6వ తేదీ) నుంచి శివరాత్రి జాతర మహోత్సవం ప్రారంభమై ఆదివారంతో ముగియనుంది.

యూరోఫ్లెక్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

జగద్గిరిగుట్ట, మార్చి 5: రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ పారిశ్రామికవాడలోని యూరోఫ్లెక్స్ ట్రాన్స్‌మిషన్ కంపెనీలో కార్మికుల నూతన కార్యవర్గం ఏర్పాటైంది. బీఆర్‌టీయూ సంఘంపై ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు గెలిచారు. ప్రెసిడెంట్‌గా అబ్దుల్‌ఖాదర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్ కుమార్, ప్రధానకార్యదర్శిగా ఆంజనేయ రెడ్డి ఎంపికయ్యారు. మోహన్‌రెడ్డి, కిషోర్, మద్దిలేటిరెడ్డి, సతీష్, నాగరాజుతో కూడిన కమిటీని ఎంపిక చేశారు. పలువురు నేతలు వారికి అభినందనలు తెలిపి కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

గడువులోగా బకాయిలు వసూలయ్యేనా?

- బకాయిలు రూ.41 కోట్లు.. వసూలైంది రూ.4 కోట్లు
- ఆస్తి పన్ను గడువు మరో 24 రోజులు

మియాపూర్, మార్చి 5 : చందానగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను మొండి బకాయిలు కోట్లలో పేరుకుపోయాయి. ఆర్థిక సంవత్సరపు పన్ను వసూళ్లలో కొందరు సిబ్బంది నిర్లక్ష్యం వెరసి.. బకాయిల రూపంలోకి మారుతున్నాయి. వీటి వసూళ్లు ప్రతీ యేడు సిబ్బంది పెద్ద సవాల్‌గా మారుతున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం మరో 24రోజులలో ముగియనున్న నేపథ్యంలో ప్రధానంగా కోట్లలో పేరుకున్న ఆస్తి పన్ను బకాయిల వసూళ్లకు సిబ్బంది కసరత్తులు చేస్తున్నారు. గడచిన కొద్ది సంవత్సరాలుగా ఇక్కడి చందానగర్ సర్కిల్ పరిధిలో పన్ను వసూళ్లు పేరుకుపోయి తాజాగా రూ.40 కోట్ల మేర ఉన్నాయి. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉండటంతో వీటిపై వడ్డీ అదనంగా మరో రూ.26 కోట్ల మేర తోడై మొత్తం రూ.60 కోట్లకు పైగా వసూళ్ల లక్ష్యంగా ఉన్నది. ఆర్థిక సంవత్సరం చివరిలో వన్ టైం సెటిల్‌మెంట్(ఓటీఎస్)ను బల్దియా ప్రకటించింది. ఈ నెల 31 వరకు ఈ పథకం కింద చెల్లింపులకు గడువు. అయితే చందానగర్ సర్కిల్ పరిధిలో పేరుకున్న రూ.40 కోట్ల మేర బకాయిలపై వడ్డీ రూ.26 కోట్ల మేర ఉండగా.. ఓటీఎస్ కింద రూ.24 కోట్ల మేర మినహాయింపు లభిస్తుంది. ఏకకాలంలో బకాయిలు చెల్లించే వారికి 90 శాతం వడ్డీ రాయితీని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని బకాయిదారులకు చేరవేసి వాటిని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇందులో ఎంత మేర వసూలవుతాయన్నది సందేహం.

- చందానగర్ సర్కిల్ పరిధిలో రూ.12,442 బకాయిదారుల నుంచి రూ.38.26 కోట్ల మేర ఆస్తిపన్ను బకాయిలున్నాయి. ఓటీఎస్ కింద వీటిపై 90 శాతం వడ్డీ రాయితీ ఇస్తుండగా రూ.24 కోట్ల మేర మాఫీ పర్తించనున్నది. వడ్డీ మాఫీ కాగా రూ.41 కోట్లకు పైగా వసూళ్ల లక్ష్యం అధికారుల ముందుంది అయితే మార్చి 1 నుంచి 31 వరకు ఓటీఎస్ పథకం అమలు నేపథ్యంలో .. చందానగ్ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 2,067 బకాయిదారుల నుంచి కేవలం రూ.3.96 కోట్ల మేర మాత్రమే బకాయిలు వసూళ్లయ్యాయి. గడువులోగా ఇంకా రూ.36 కోట్ల మేర వసూళ్లను చేరుకోవాల్సి ఉన్నది. ఉన్నతాధికారులు సైతం బకాయిల పురోగతిపై రోజువారీ సమీక్షిస్తుండటంతో.. సర్కిల్‌లో వాటిని ఎలాగైనా రాబట్టాలని సిబ్బంది తంటాలు పడుతున్నారు. ప్రధానంగా బకాయిలు వంద శాతం వసూలు చేయాలని అధికారులు చెబుతుండగా.. కొందరు సిబ్బందికి మాత్రం ఇదే కామధేనువుగా మారుతున్నది. ఉన్నతాధికారుల పేరు చెప్పి.. బకాయిదారులపై తీవ్ర పత్తిడులకు పాల్పడుతూ బకాయిల వసూలును గాలికి వదిలేసి తమ జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

ప్రజల ఆదరణ మరువలేనిది

అభినందన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్,మార్చి5: ప్రజాసంక్షేమం కోసం పనిచేసే తనలాంటి నాయకుడిని ఎల్లప్పుడు ఆదరించి విజయాన్ని అందిస్తారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు నిరూపించారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లోని కమ్యూనిటీహాల్‌లో మంగళవారం ఓం మణికంఠ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానంద్‌కు అభినందనసభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటూ వారి సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేసినందువల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనకు రికార్డు స్థాయి మెజారిటీ(85,576)ని కట్టబెట్టారన్నారు. ఈ సందర్భంగా తనకు అద్భుత విజయం అందించిన ప్రజలకు కృతజ్ఞలు తెలిపారు. అంతకు ముందు నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, నాయకులు కస్తూరి బాలరాజు, మక్సూద్‌బాయి, ఎల్లాగౌడ్‌తో పాటు ఓం మణికంఠ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందన..

కుత్బుల్లాపూర్,మార్చి5: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ధూపదీప నైవేద్య సంఘం అర్చకులు మంగళవారం ఘనంగా సన్మానించి అభినందించారు. జీడిమెట్లలో మూడుగుళ్ల దుర్గా ఏస్టేల్ దుర్గా దేవాలయం ప్రాంగాణంలో జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యేను వేదమంత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్‌గౌడ్, గుమ్మడి మధుసూదన్‌రాజు, కాలే నాగేశ్, ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర కన్వీనర్, జీహెచ్‌ఎంసీ అధ్యక్షులు శ్రీరంగం గోపి కృష్ణమాచార్యులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రఘునాథ ఆచార్యులు, చందుస్వామి, కరుణాకరశర్మ, రిపుంజయ శర్మ, ప్రవీణ్‌పంతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

కౌన్సిలర్ మాడంశెట్టి సువర్ణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ తదితరులు

మహిళలు లేనిదే మానవ మనుగడ లేదని, నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్న తరుణంలో వారి భాగస్వామ్యంతోనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కొంపల్లి మున్సిపాలిటీ పరిధి కృప అపార్ట్‌మెంట్‌లో నాల్గవ వార్డు కౌన్సిలర్ మాడంశెట్టి సువర్ణకృష్ణసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరై మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు శ్రీవిద్య, సరిత,కో-ఆప్షన్ సభ్యులు మంగమ్మతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ విద్యార్థినికి డీజీ ఎన్‌సీసీ అవార్డు

అవార్డు అందుకున్న సాహూను అభినందిస్తున్న సెయింట్ మార్టిన్ కళాశాల గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్‌కుమార్

కుత్బుల్లాపూర్, మార్చి 5 : ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, మెషిన్ లెర్నింగ్ అకాడమీ ఎక్సలెన్సీ సైనిక సేవలో అత్యుత్తమ సేవలను అందించిన సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సాహూకు డైరెక్టర్ జనరల్ ఎన్‌సీసీ ప్రశంసా పురస్కార అవార్డును అందుకున్న సందర్భంగా మంగళవారం కళాశాల గ్రూప్ డైరెక్టర్ ప్రొ.పి.సంతోష్‌కుమార్ పాత్ర అభినందించారు. 2023 ఏప్రిల్1 నుంచి 28 వరకు పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్‌లోని హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనింగ్‌లో బేసిక్ మౌంటెనిరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఈ అవార్డును అందుకున్నారు.

ఈ మేరకు కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్‌తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

సర్కారు బడికి చేయూత అభినందనీయం: ఎమ్మెల్యే



అదనపు గదులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే గాంధీ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీకాంత్

మియాపూర్, మార్చి 5 : పేద విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు సంస్థల చేయూత అభినందనీయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ తరహా చేయూతను మిగిలిన సంస్థలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మియాపూర్ డివిజన్ న్యూ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో 'టోటల్ సీఎస్ఆర్ ప్రాజెక్టు' ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు కార్పొరేటర్, బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ లావాదేవీలలో లాభాలను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద కొంత మొత్తం సమాజసేవకు వినియోగం చేస్తూ సీఏఆర్ ప్రాజెక్టు సంస్థ ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. దాతల సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఉషశ్రీ, రాంమోహన్‌రావు, అర్చన, విజయ, వనజ, విద్యార్థులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

శేషాద్రినగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5 : కాలనీలు, బస్తీలలో అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి శేషాద్రినగర్ కమ్యూనిటీహాల్ రోడ్డు మరమ్మతులు చేస్తుండగా.. తాగునీటి పైప్‌లైన్ దెబ్బతింది. ఈ సంఘటనను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన్నారు. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించాలని తదనంతరం రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక నేతలున్నారు.

జగద్గిరిగుట్ట అభివృద్ధికి కృషిచేస్తా..

మౌలికవసతులు మెరుగుపరిచి అభివృద్ధికోసం కృషి చేస్తానని కార్పొరేటర్ జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్యనగర్‌లో మంగళవారం మెయిన్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. సకాలంలో పూర్తిచేసి ఇబ్బందులు తొలగించాలని కాంట్రాక్టరుకు సూచించారు. స్థానికులు అడిగిన సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ అంకిత్, నేతలు వెంకటరెడ్డి, భిక్షపతి, శంకర్‌గుప్త, పరశురాం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. – జగద్గిరిగుట్ట, మార్చి 5

సంత్ సేవాలాల్ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని ఆందోళన

సంత్ సేవాలాల్ మారెమ్మల విగ్రహాలను, గుడిని తొలగించిన ప్రాంతంలో ఆందోళన చేస్తున్న అసోసియేషన్ నేతలు, గిరిజనులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5 : కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్ అంబేద్కర్‌నగర్ కాలనీ రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో గత నాలుగేండ్లుగా పూజిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని కేపీహెచ్‌బీ కాలనీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం హౌసింగ్‌బోర్డు అధికారులు, పోలీసుల సహకారంతో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం, మారెమ్మ ల విగ్రహాలను తొలగించి గుడులను కూల్చివేశారు. ఈ తొలగింపు సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అసోసియేషన్ నేతలు అధికారులతో వాగ్వాదానికి దిగి ఆందోళన చేశారు. గత నాలుగేండ్లుగా కొనసాగుతున్న ఈ గుడిని ఎలాంటి సమాచారం లేకుండా తొలగించడం బాధాకరమన్నారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీస్తూ విగ్రహాలను తొలగించారని.. ఈ స్థలంలో తిరిగి ఆ విగ్రహాలను పునఃప్రతిష్ఠించే వరకు పోరాటాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు, గిరిజనులున్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

బాలానగర్, మార్చి 5 : సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఫతేనగర్‌లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ లాల్‌బహదూర్ శాస్త్రీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో భిక్షపతి, ఇమ్రన్, కంబ్లే లక్ష్మన్, గైక్వాడ్ సంజువ, సుధాకర్ జైన్, సూర్యవంశీ తుకారం, మార్కుండి ధనరాజ్, తదతరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి..

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్ మండల మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో దోమల సమస్య నివారణకు ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో మందు పిచికారీని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందన్నారు. పాఠశాల ఆవరణలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు సూచించారు. జీహెచ్‌ఎంసీ పరంగా తగు నివారణ చర్యలను ఎప్పటికప్పుడు చేపడతామని హామీ ఇచ్చారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. – మియాపూర్, మార్చి 5

జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు రవీందర్‌రెడ్డికి అభినందనలు

బాలానగర్, మార్చి 5 : జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఏక గ్రీవంగా ఎన్నికైన బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డికి అభినందనల వెల్లువ కొనసాగుతున్నది. మంగళవారం ఇండస్ట్రీయల్ అసోసియేషన్ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు కార్పొరేటర్ రవీందర్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధిగా వెంకటేశం

జీడిమెట్ల, మార్చి 5: జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధిగా భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన బీసు వెంకటేశం గౌడ్‌ను నియమించారు. మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ.. గౌడ కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

రెడ్డయ్య(ఫైల్)

దుండిగల్,మార్చి5: షెట్టర్ బిగించేందుకు వెళ్తున్నానంటూ బయటకు వెళ్లిన ఓ వెల్డర్ అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ, డీ.పోచంపల్లిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన వెల్డర్‌గా పనిచేసే తోట రెడ్డయ్య(53)తన కొడుకు కుమార స్వామితో కలిసి స్థానికంగా వెల్డింగ్‌షాపు నిర్వహిస్తున్నాడు.ఈనేపథ్యంలో గత నెల 15వ తేదీన చర్చిగాగిల్లాపూర్‌లోని ఓ షాపునకు సంబంధించి తండ్రికొడుకులు షెట్టర్ బిగించేందుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి ఇనుప వస్తువులు కొనుగోలు చేసేందుకని రూ.95వేలు తీసుకుని వెళ్లిన రెడ్డయ్య తిరిగి ఇంటికి చేరుకోలేదు. రెడ్డయ్య ఆచూకీకోసం వెతికినా.. ఫలితం లేకపోవడంతో మంగళవారం రెడ్డయ్య కొడుకు కుమారస్వామి దుండిగల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరోచోట మహిళ ...

పరిమళ(ఫైల్)

ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన అజ్మీర సుధాకర్, పరిమళ (30) దంపతులు. 16ఏండ్ల కిందట ఉపాధికోసం నగరానికి వలసవచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ విలేజ్‌లో స్థిరపడ్డారు. సుధాకర్ ఆన్‌లైన్ వ్యాపారం చేస్తుండగా పరిమళ గృహిణి. కాగా, ఈనెల1వ తేదీన ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పరిమళ ఆచూకీ కోసం ఆరా తీసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మంగళవారం సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్య కార్మికులు పోషకాహారం తీసుకోవాలి

- జడ్సీ అభిలాష

కూకట్‌పల్లిలో పారిశుధ్య కార్మికులకు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్సీ అభిలాష

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5 : జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యవంతంగా జీవించేందుకు పోషకాహారం తీసుకోవాలని పరిశుభ్రతను పాటించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అన్నారు. మంగళవారం ఆంజనేయనగర్ కమ్యూనిటీహాల్‌లో పారిశుధ్య కార్మికులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జడ్సీ అభిలాష నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ అధికారులు మహేశ్వర్, సిల్వియా, రాజేందర్‌రావు, శిరీష, ఛాయాదేవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సరిగా పనిచేస్తారని.. పనిచేస్తున్నప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రతిరోజూ పోషక విలువలు కలిగిన ఆకు కూరలు, కోడిగుడ్లు, పప్పుధాన్యాలు లాంటివి తీసుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యంగా ఉండొద్దని.. ఏమైనా ఇబ్బందులుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సీఎంహోహెచ్ పద్మజ, డీసీ రమేశ్, ఎస్‌డబ్ల్యూ మోహన్‌రెడ్డి, ఉప కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా సర్కిళ్ల వైద్యాధికారులు ఉన్నారు.

ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో హౌసింగ్‌బోర్డు స్థలాలను కాపాడండి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5 : కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో హౌసింగ్‌బోర్డుకు చెందిన ఆరు ఖాళీ ప్లాట్లలను కాపాడేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకుడు యు.శివప్రసాద్ ఫిర్యాదు చేశాడు. ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో ప్లాట్ నం.74లో గుడిని నిర్మించారని.. ప్లాట్ నం.73ను కబ్జా చేసి.. ప్లాట్ నం.75ను కబ్జా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపాడు. ప్లాట్ నం.24 కూడా ఖాళీగా ఉందని దీనిపై కూడా కొందరు కన్నేశారన్నారు. హౌసింగ్ బోర్డు స్థలాన్ని కబ్జా చేసిన వారివద్ద సబ్ రిజిస్ట్రార్ ధరను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని లేదా సబ్ రిజిస్ట్రార్ ధరకే గుడిని సీపీఐ పార్టీ ఆఫీస్‌కు లేదా జర్నలిస్టులకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ పోస్ట్ ద్వారా సచివాలయం చీఫ్ సెక్రటరీకి, హౌసింగ్‌బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశాడు.

వైకల్యంతో జన్మించిన చిన్నారి.. మెడికవర్ దవాఖానలో అరుదైన శస్త్రచికిత్స

మెడికవర్ దవాఖానలో శస్త్ర చికిత్స వివరాలను వెల్లడిస్తున్న వైద్యులు

కొండాపూర్, మార్చి 5: వైకల్యంతో జన్మించిన చిన్నారికి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను హైటెక్‌సిటీలోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసి పాప ప్రాణాలను కాపాడారు. మంగళవారం దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శస్త్ర చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను వైద్య బృందం వెల్లడించింది. టాంజానియాకు చెందిన 16 నెలల శిశువుకి అరుదైన పుట్టకతో వచ్చిన వైకల్యం (శరీరం వెలుపల గుండె, ఉదరభాగం)తో జన్మించిన శిశువుకు పీడియాట్రిక్ కార్డియాక్ సైన్సెస్ బృందం, పీడియాట్రిక్ సూపర్ స్పెషాలిటీ బృందాలు విజయవంతంగా శస్త్ర చికిత్సను నిర్వహించారు. ప్రస్తుతం పాప ఆరోగ్యం పూర్తి నిలకడగా ఉందని, మామూలు స్థితికి చేరుకున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలో పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మధు మోహన్‌రెడ్డి, సీవీటీ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ కిని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీడిమెట్ల పారిశ్రామికవాడకు 150 సీసీ కెమెరాలు మంజూరు

జీడిమెట్ల, మార్చి 5 : జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఏర్పాటు చేయడానికి 150 సీసీ కెమెరాలు మంజూరైనట్లు జీడిమెట్ల సర్వీస్ సోసైటీ సభ్యులు తెలిపారు. మంగళవారం జీడిమెట్ల ఐలా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఐలా కమిషనర్ నజీర్ అహ్మద్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ ఎసీపీ శ్రీనివాసులు, జీడిమెట్ల సీఐ శ్రీనివాస్ రావు, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఎ.ఎల్.ఎన్.రెడ్డి, కార్యదర్శి సాయి కిశోర్, కోశాధికారి కృష్ణ, భాస్కర రాజుతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జీడిమెట్ల సర్వీస్ సొసైటీ సభ్యులు

శివరాత్రి వేడుకలకు ఆహ్వానం

జగద్గిరిగుట్ట, మార్చి 5: శివరాత్రి నేపథ్యంలో జగద్గిరిగుట్ట కేతమ్మ మల్లికార్జున స్వామి కల్యాణవేడుకలు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బాలానగర్ ఏసీపీ హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలంగౌడ్ ను మంగళవారం కలసి ఆహ్వానించారు. శేఖర్‌యాదవ్, సమ్మయ్య, గండిరాజు, సింహయాదవ్, సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి.

ట